క్లుప్తంగా

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

మందస: గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కోరారు. మందసలోని సీఐటీయూ కార్యాలయం సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నకిలీ బొంతు ఒరియా, బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దన్నారు. గిరిజన భూములకు రక్షణ కల్పించాలని, ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్డ్ చేర్చాలని, 1/70 చట్టాన్ని పక్కగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సవర ధర్మారావు, గురునాథ్, యాజక భాస్కరరావు, సవర భాబన్న, పద్మనాభం పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి అభినందనలు


మణికంఠను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మందస: మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మదకల మణికంఠ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో జరగనున్న అండర్–19 పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడనున్నాడు. దీంతో మణికంఠను హెచ్ఎం జె.రవికుమార్, పీడీ ఎం.తిరుపతిరావు, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

సాయిరాజ్ పరామర్శ


పరామర్శలో సాయిరాజ్ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బాకి లక్ష్మీనారాయణ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో లక్ష్మీనారాయణను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, కంచిలి ఎంపీపీ పైలా దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, రంగాల జానీ, నగిరెడ్ల చిరంజీవి, ప్రియా నాయక్, దక్కత నూకయ్య రెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, రాపంత్ని చిట్టిబాబు, వెంకటరావు, సాలిన ఢిల్లీ ఉన్నారు.

కంచిలి: కేసరపడ గ్రామానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు మెండ ప్రకాష్ మామయ్య ఇప్పిలి దీనబంధు ఇటీవల మరణించారు. దీంతో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పరామర్శించారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్ ఉన్నారు.

మనసున్న నాయకుడు సీఎం జగన్

కాశీబుగ్గ: మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. వైఎస్సార్ ఆసరా సన్నాహక సమావేశాన్ని 24 వార్డు పురుషోత్తపురంలో సోమవారం నిర్వహించి మాట్లాడారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు చెప్పిన విధంగానే రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నాలుగో విడత రుణమాఫీ డబ్బులను త్వరలో జమ చేయనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక డ్వాక్రా మహిళలు, మెప్మా ఆర్పీలు స్వప్న, మణి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో 2,66,023 మంది ఓటర్లు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 2,66,023 మంది ఓటర్లు ఉన్నట్లు తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్, ఎన్నికల ఉప తహసీల్దార్ బి.శ్రీహరిలు తెలిపారు. ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేశారు. అనంతరం తహసీల్దార్ తన కార్యాలయంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,29,582 మంది పురుషులు, 1,36,423 మంది స్త్రీలు, 18 మంది ఇతరు ఓటర్లు ఉన్నారని చెప్పారు. ప్రత్యేక ఓటర్ల జాబితా (ఎస్ఎస్ఆర్– 2024)లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సప్లమెంటరీ జాబితాలో వారిని చేరుస్తామన్నారు.

ఓటర్ల ఫైనల్ జాబితా విడుదల

టెక్కలి: టెక్కలి మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా తుది వివరాలను సోమవారం విడుదల చేశారు. తహసీల్దారు ప్రవళ్లిక, ఎన్నికల డీటీ అనిల్‌కుమార్ తదితరులు ఓటర్ల తుది జాబితాను విడుదల చేయడమే కాకుండా మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచారు.

29న చలో టెక్కలి

టెక్కలి రూరల్: ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 29న చలో టెక్కలి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్టు పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను టెక్కలిలో సోమవారం ఆవిష్కరించారు. ఆ రోజున ర్యాలీ స్థానిక తెంబూర్ రోడ్డు నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తామన్నారు.

శ్రీరాముని స్మరణలో..

ఊళ్లన్నీ శ్రీరాముని స్మరణలో మునిగిపోయాయి. జైశ్రీరాం నామస్మరణతో మారుమ్రోగాయి. ప్రతి వీధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తి భావం వెల్లివిరిసింది. ప్రతిఇంటిలో సందడి వాతావరణం నెలకొంది. అయోధ్యలో సోమవారం జరిగిన శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకుంది. రామమందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చలువ పందిళ్లువేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సీతారాముల చిత్రపటాలతో వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.


టెక్కలిలో జై శ్రీరామ్ నినాదాలతో బైక్ ర్యాలీ చేస్తున్న యువకులు


టెక్కలిలో రామాయణ దృశ్య మాలిక సన్నివేశంలో చిన్నారులు


మందసలో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో కాషాయ దుస్తుల్లో రామనామ జపం చేస్తున్న చిన్నారులు


ఇచ్ఛాపురం రూరల్: డొంకూరులో రాముల వారి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భక్తులు


సోంపేట: శోభాయాత్రలో ఎంపీపీ నిమ్మన దాస్, భక్తులు


సోంపేట: కొర్లాంలో స్వామివారి పల్లకీ మోస్తున్న మహిళలు


కాశీబుగ్గ: దీపారాధనలో మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి, మహిళలు


కాశీబుగ్గ: ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


కాశీబుగ్గలో రామనామం జపిస్తూ ర్యాలీ చేస్తున్న రామానందం తదితరులు


కాశీబుగ్గ బస్టాండ్ వద్ద అయోధ్యకు సంఘీభావంగా గౌతమి పాఠశాల విద్యార్థుల మానవహారం


కవిటి: రాజపురంలో శోభాయాత్రలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


కవిటి: కొత్తపుట్టుగ ఆలయంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు పూజలు


కంచిలి: బలియాపుట్టుగ కాలనీలోని హనుమాన్ ఆలయం వద్ద మహిళల కోలాటం ప్రదర్శన


కంచిలి: నువాగడ గిరిజన గ్రామంలో అయోధ్య రామాలయం నమూనాను ప్రదర్శిస్తూ పూజలు చేస్తున్న భక్తులు


టెక్కలి రూరల్: స్వామివారి ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: టి.బరపురం రామాలయంలో 'జై శ్రీరాం' ఆకృతిలో దీపాలు


మందస: సముద్రతీరంలో శ్రీరామాంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు


కోటబొమ్మాళి: రజక వీధిలో 20 వేలతో దీపారాధన


వజ్రపుకొత్తూరు: పొల్లాడలో కలశాలతో ఊరేగుతున్న మహిళలు


నందిగాంలో శ్రీరామ నామ నగర సంకీర్తన చేస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం: కంద్రవీధిలో శ్రీరాముని తిరువీధిలో యువకులు


ఇచ్ఛాపురం: రైల్వే నిలయం ఆవరణలోని త్రినాథస్వామి ఆలయం వద్ద జైశ్రీరామ్ రూపంలో దీపారాధన

విజయం మనదే..

- ప్రతిపక్షాల ఎత్తుగడలను తిప్పికొట్టాలి
- వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిలక్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ

టెక్కలి: రానున్న ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీదే విజయమని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా నెగ్గాలనే తాపత్రయంతో ప్రతిపక్షాలు చేస్తున్న ఎత్తుగడలు, కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టెక్కలి మండలంలోని పలు పంచాయతీల్లో నాయకులతో కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తిలక్, దువ్వాడలకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి మేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రానున్న ఎన్నికలతో రాష్ట్రంతో పాటు టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ పూర్తిగా భూస్థాపితం అవుతోందన్నారు. టెక్కలి నియోజకవర్గంలో వ్యక్తిగత స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్న అచ్చెన్నాయుడిని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లినా సీఎం జగన్ పాలనా మార్క్ కనిపిస్తోందని చెప్పారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల ముంగిటకు వెళ్లినపుడు ప్రజలంతా ఎంతో ఆదరించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం సీతాపురం గ్రామంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిశోర్, పార్టీ మండల అధ్యక్షుడు బి.హరి, నాయకులు జి.సుజాత, పి.హేమలత, చింతాడ గణపతి, పి.చంటి, కె.అజయ్, బి.తులసీ, పి.వైకుంఠరావు, ఎస్.సాబతో, యు.విశ్వనాథం, టి.కిరణ్, జె.తిరుమలరెడ్డి, ఎస్.మోహన్, ఆర్.జయమోహన్, బి.ఉదయ్, బి.రాజు, మదీన్, వి.గోవింద్, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, మండల అధ్యక్షుడు టి.ఫాల్గుణరావు ఉన్నారు.


అయోధ్యపురంలో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

విధుల్లోకి అంగన్‌వాడీ కార్యకర్తలు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం రూరల్ ఐసీడీఎస్ పరిధిలో 42 రోజుల పాటు సమ్మె చేసిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎట్టకేలకు సోమవారం విధుల్లోకి చేరుతున్నట్లు రాత పూర్వకంగా ప్రతులు అందజేశారు. రూరల్ ఐసీడీఎస్ పరిధిలో 249 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 248 మంది ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం విధుల్లో చేరకుంటే తొలగిస్తామంటూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కీర్తిపురం–1,2 బిర్లంగి–2, బెల్లుపడ అంగన్వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు, ఆయాలు మినహాయించి, 245 మంది కార్యకర్తలు, 243 మంది ఆయాలు విధుల్లో చేరేందుకు తమకు అంగీకార పత్రాలు అందజేశారని ఏసీడీపీఓ వై.లావణ్య తెలిపారు. మంగళవారం నుంచి వీరంతా కేంద్రాలను తెరుస్తారని తెలిపారు.


విధుల్లో చేరుతున్నట్లు ఏసీడీపీఓ లావణ్యకు అంగీకార పత్రాలు అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కోటబొమ్మాళిలో 141 మంది చేరిక

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ఐసీడీఎస్ పరిధిలో 306 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తుండగా సోమవారం నాటికి 141 మంది విధుల్లో చేరినట్లు పీవో చింతాడ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. విధుల్లో చేరని వారందరిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.

సోంపేట రోటరీ క్లబ్‌కు పురస్కారం

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలకు పురస్కారం లభించింది. అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో క్లబ్‌కు టీఆర్‌ఎఫ్ ప్లాటినం–2 పురస్కారం దక్కిందని రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. విజయవాడలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందుకున్నట్టు పేర్కొన్నారు. సోంపేట రోటరీ అందిస్తున్న సేవలను పలువురు రోటరీ ప్రతినిధులు కొనియాడినట్టు చెప్పారు. సోంపేట రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వి.కృష్ణారావు అవార్డు అందుకున్నారు. సోంపేటకు చెందిన 50 మంది రోటరీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


అంతర్జాతీయ రోటరీ ప్రతినిధుల నుంచిఅవార్డు అందుకుంటున్న క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

క్రీడల్లో సత్తాచాటండి


క్రీడా దుస్తులు అందజేస్తున్న విజయ, రామారావు

కవిటి: ఆడుదాం–ఆంధ్రా నియోజకవర్గస్థాయి పోటీల్లో సత్తాచాటి జిల్లాస్థాయికి అర్హత సాధించాలని క్రీడాకారులకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సూచించారు. మండలస్థాయిలో జరిగిన ఆటల్లో విజేతలుగా నిలిచి నియోజకవర్గ పోటీలకు అర్హత పొందిన క్రీడాకారులకు మండల పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడా దుస్తులను ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి ఆమె పంపిణీ చేశారు. నాయకులు కె.ప్రకాష్, పి.లక్ష్మణరావు, నీలాచలం, కృష్ణారావు, సతీష్, ఎంపీడీఓ సూర్యనారాయణ ఉన్నారు.

నేడు మందసలో మంత్రి అప్పలరాజు పర్యటన

మందస: మంత్రి సీదిరి అప్పలరాజు మందసలో మంగళవారం పర్యటిస్తారని ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు సోమవారం తెలిపారు. భోగాపురం, పొత్తంగి పంచాయతీల్లో రైతు భరోసాకేంద్రం, గ్రామ సచివాలయం కేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. పొత్తంగిలో బహిరంగ సభలో ప్రసంగిస్తారని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధికి కృషిచేయాలి

సోంపేట: మండల పరిషత్ నిధులు సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషిచేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 2023–24 బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. మండల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఎంపీడీవో బి.వెంకటరమణ, ఈఓపీఆర్డీ వెంకటరావు, వైస్ ఎంపీపీలు గురాల శ్రీను, రేగు బాల, ఎంపీటీసీ సభ్యులు పొడగు కామేష్, దున్న మాధవరావు, మడ్డు ఈశ్వరరావు, పోలాకి వెంకటరమణ ఉన్నారు.

బీసీలో చేర్చాలని వినతి

మందస: తమను బీసీల జాబితాలో చేర్చాలని మందస మండలానికి చెందిన తెలగ కులస్తుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బడే పాపారావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. మండలంలో సుమారు నాలుగు వేల మంది తెలగ కులస్తులు ఉండగా.. ఎటువంటి రిజర్వేషన్లు లేకపోవడంతో నష్టపోతున్నట్టు తెలిపారు. సంఘం నాయకులు మట్ట ఖగేశ్వరరావు, బల్ల లీలాకుమారి, బి.గున్నయ్య, వై.శ్రీనివాసరావు, చిత్త కూర్మారావు, పుల్లా వాసుదేవు, పి.గణపతి, మోహన్ ఉన్నారు.

గడప గడపలో సంతోషం

- ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ
- నెలవంకలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కవిటి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేస్తుండడంతో గడప గడపలో సంతోషం నెలకుందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. నెలవంక పంచాయతీ హేబిటేషన్ గ్రామాల్లో సోమవారం 273వ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేయడంతోపాటు చేకూరిన లబ్ధిని వివరించారు. అందుకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. ఇచ్ఛాపురం అసెంబ్లీ స్థానాన్ని గెలిపించుకుని సీఎం జగనన్నకు కానుకగా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడియాల ప్రకాష్, కంచిలి ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పార్టీ నేతలు బెందాళం జయప్రకాష్, వై.నీలయ్య, డి.కృష్ణారెడ్డి, సర్పంచ్ గౌతమిరెడ్డి ఉన్నారు.


మహిళకు బ్రోచర్‌ను అందజేస్తున్న పిరియా విజయ, సాయిరాజ్

వారిని ప్రజలు క్షమించరు

- వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: రాజకీయ పార్టీలో చేరుతున్నట్లు నటించి సొంత పబ్బం గడుపుకునే కొంత మంది వ్యక్తులు నయవంచకులని.. వారిని ప్రజలు క్షమించరని ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.వైకుంఠరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.తులసీరావు తదితరులు తీవ్రంగా విమర్శించారు. పట్టణానికి చెందిన తంగుడు విష్ణుమూర్తి, జామి నర్సింహమూర్తి, గండి సూర్యనారాయణ, ఉపేంద్రరావు తదితరులు సోమవారం అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరినట్లు వచ్చిన ప్రకటనలపై వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. టీడీపీకి అనుకూలంగా, అచ్చెన్నాయుడుకు విధేయులుగా ఉన్న తంగుడు విష్ణుమూర్తి, జామి నర్సింహమూర్తి, గండి సూర్యనారాయణ, ఉపేంద్రరావు తదితరులు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే తమ కాళ్ల చెంతకు చేరారని దుయ్యబట్టారు. అచ్చెన్నాయుడు తమను మోసం చేశాడంటూ ఆయనపై తిట్ల పురాణాలు చేసిన ఈ వ్యక్తులు మళ్లీ అదే వ్యక్తి వద్దకు చేరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటువంటి వ్యక్తులు ప్రజల్లోకి వెళితే ముఖంపై ఉమ్మేసి ఛీ కొడతారని దుయ్యబట్టారు. ఇలాంటి ఊసరవెల్లి వ్యక్తులను ప్రజలు క్షమించరన్నారు. పట్టణంలో పెద్దమనుషులుగా చెలామణి అవుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న వీరిని ఎవరూ క్షమించరన్నారు.

సీఎం జగన్‌తోనే ఉద్దానం అభివృద్ధి

- మంత్రి సీదిరి అప్పలరాజు
- పలు భవనాలు ప్రారంభం

కాశీబుగ్గ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దానం ప్రాంత అభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మాకన్నపల్లి పంచాయతీలో సుమారు ఒక కోటి రూపాయలతో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్‌క్లినిక్ తదితర ప్రభుత్వ భవనాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఉద్దాన ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులు గుర్తించి పనులు చేపట్టింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.50 కోట్లతో కిడ్నీ ఆస్పత్రి, రూ.700 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మించి ఉద్దాన ప్రజలకు అంకితం చేశారన్నారు. ఉద్దాన ప్రాంతంలో పంచాయతీకి కోటి రూపాయలు చొప్పున కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. ఉద్దానంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు. అనంతరం పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా రైతులకు సంపూర్ణ భూ హక్కు పట్టాలు, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులను తహసీల్దార్ మధుసూదనరావు, సర్పంచ్ సైని దేశయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ, జెడ్పీటీసీ చైర్‌పర్సన్ మచ్చ రత్నాలు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కోనాడ నిరూష, యువజన అధ్యక్షులు మామిడి నరసింహామూర్తి, వ్యవసాయ బోర్డు చైర్మన్ గొర్లె వేణు, అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన పాల్గొన్నారు.


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు